# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 159 గుంటూరు, బుధవారం 18- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-







# ఫేక్ రిపోర్టర్లు చాలా 'మనీ'...

- దౌర్జన్యమే దెయ్యంగా..ఆగడలకు అడుగులు..
- విజయవాడ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం సీఐ ఏ.చంద్రశేఖర్ కు కంప్లైంట్ ఇచ్చిన క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్..
- పూర్తి ఎంక్వయిరీ చేసి చట్టరీత్యా చర్యలు చెప్పడతాం అని తెలిపిన సీఐ - చంద్రశేఖర్



**ఏపీ,విజయవాడ,ఫిబ్రవరి 17(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇటీవలే కాలంలో నకిలీ ఐడి కార్డు లతో చలామణి అవుతున్న నకిలీ విలేఖరులు చాలా మంది తయారువుతున్నారు.ఇదే క్రమంలో  కొందరు 'క్రైం కౌంటర్'దినపత్రిక ఐడి(నకిలీ) కార్డు లను సృష్టించి చలామణి అవుతున్నారు.క్రైం కౌంటర్ ఎం డి మరియు చీఫ్ ఎడిటర్ కే.వరప్రసాద్ ఆదేశానుసరంగా ఈ విషయాన్ని బ్యూరో చీఫ్ సల్మాన్ కాస్త లోతు గా పరిశీలించి దర్యాప్తు చైయ్యగా వరి వివరాలు ఫోన్ నంబర్లను కనుక్కున్నరు.అనంతరం వరి పేరు ఫోన్ నుంబర్ లను నకిలీ ఐడి కార్డు లతో జతపరిచి విజయవాడ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం సి ఐ ఏ.చంద్రశేఖర్ కు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చారు. దింతో సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపించి నకిలీ విలేఖరులు గా చలామణి అవుతున్న వరిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. కంప్లైంట్ ఇచ్చేందుకు క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ తో పాటు తోటి జర్నలిస్టులు ఏ.బాబు,టీ. శ్రీనివాస రావు, పి.నరేష్, మురళి తదితరులు పాల్గున్నారు.

## టెక్నాలజీ అనుసంధానంతో సుపరిపాలన



**అమరావతి, ఫిబ్రవరి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి అనుగుణంగా ప్రతి ప్రభుత్వ శాఖ సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ఆ లక్ష్యంతోనే అడుగులు వేస్తామని పేర్కొన్నారు. పాలన ప్రక్రియలు, నిబంధనలు మరింత సరళం చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా కొన్ని చట్టాలనూ సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆటోమేషన్ దిశగా అడుగులు వేయాలని, ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చాక కూడా చెల్లింపులు, ఇతర ప్రభుత్వ సేవల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాకూడదన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు విధులను సమర్థంగా నిర్వహించేలా సామర్థ్యాలను పెంచుకునే శిక్షణ పొందాలన్నారు. పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాలను అన్ని పథకాలు, కార్యక్రమాల్లో అనుసరించాలని అధికారులకు సీఎం సూచించారు. దీనివల్ల ప్రభుత్వంపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలుగుతుందన్నారు.మరింత రుచిగా అన్నా క్యాంటీన్ల ఆహారంఅన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారం మరింత రుచికరంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో భోజనాలు మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని వసతి గృహాల్లోనూ అత్యుత్తమ ప్రమాణాలతో ఆహారం అందేలా చూడాలన్నారు. మహిళలపై నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ సామర్థ్యాన్ని పెంచాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని హోం శాఖకు సూచించారు.
ప్రజెంటేషన్ భేష్ గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్‌పై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్‌సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్‌బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్స్ బిల్ గేట్స్‌ను ఆకట్టుకున్నాయని చంద్రబాబు సంతోషంగా చెప్పారు.

## రాళ్లపాడు రిజర్వాయర్‌పై సభ్యుల ప్రశ్న.. మంత్రి సమాధానం ఇదే



**అమరావతి, ఫిబ్రవరి 17 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ప్రకాశం జిల్లాలోని రాళ్ళపాడు రిజర్వాయర్, ఎడమ కాలువ పనుల పురోగతిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రాళ్ళపాడు రిజర్వాయర్ 1.10 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో 16 వేల ఎకరాలకు సాగు, 116 గ్రామాలకు తాగు నీరందిస్తోందని తెలిపారు. కుడి కాలువ ద్వారా 14,500 ఎకరాలు, ఎడమ ప్రధాన కాలువ 1500 ఎకరాలకు సాగునీరు అందుతోందని మంత్రి వివరించారు. నాడు టీడీపీ ప్రభుత్వం రాళ్ళపాడు ఎడమ ప్రధాన కాలువ విస్తరణకు రూ.36.50 కోట్ల నిధులు కేటాయించి పనులు చేట్టినట్లు తెలిపారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం పనులను రద్దు చేసి, టెండర్లను ప్రీక్లోజర్ చేసిందని విమర్శించారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో రిజర్వాయర్ గేట్ల మరమ్మత్తులకు, గ్రీజు పెట్టడానికి, మెయింటెన్స్ పనులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2024 డిసెంబర్‌లో కుడి కాలువకు నీరువదిలేందుకు స్టాఫ్ లాగ్ గేట్లు ఎత్తేందుకు ప్రయత్నిస్తే, గేటు లేవని పరిస్థితి నెలకొందన్నారు.
రిజర్వాయర్ నిండుగా ఉన్నా, సకాలంలో నీరందక రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు మంత్రి. వైజాగ్, పోలవరం నుంచి ట్రబుల్ షూటర్ పరశురామిరెడ్డి వంటి నిపుణులను తీసుకొచ్చినా స్టాప్ లాగ్ గేటు ఎత్తలేకపోయారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి, మోటార్ల ఏర్పాటు చేసి రైతులకు సాగునీరందించామని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రూ.2.54 కోట్లతో రాళ్ళపాడు గేట్ల మరమ్మత్తులు, కాలువ పనులు చేసి ఆయకట్టు రైతులకు సకాలంలో సాగు నీరందిస్తోందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో చిన్న నీటి పారుదల చెరువులు, కాలువల అభివృద్ధి కోసం రూ.10.86 కోట్లతో మొత్తం 190 పనులు చేపట్టామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేలు సభకు రాకపోతే జీతాలు కట్.. ప్రజలు రీకాల్ చేయాలి:



**అమరావతి, ఫిబ్రవరి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ అసెంబ్లీ సమావేశాలుఈరోజు (మంగళవారం) గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉదయం సభ ఆలస్యంగా ప్రారంభమైందని, దీనికి కారణం సాఫ్ట్‌వేర్ సమస్య అని వెల్లడించారు. 'టెక్నికల్ ప్రాబ్లెమ్ వచ్చినప్పుడు ఎవరు ఏం చేయగలరు? వైసీపీ వాళ్లు ఏదైనా రాజకీయం చేస్తారు. ఇంతకు ముందు ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవి. ఇప్పుడు వెనకాల నుంచి గుంతలు తవ్వుతున్నారు'

2 లో

## ఎమ్మెల్యేలు సభకు రాకపోతే జీతాలు కట్.. ప్రజలు రీకాల్ చేయాలి:

అని స్పీకర్ వ్యాఖ్యానించారు. అయితే కోరం పూర్తిగా ఉందని, చాలా మంది సభ్యులు సమయానికి హాజరయ్యారని స్పీకర్ అయ్యన్న తెలిపారు. డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందన్నారు. సభ్యులు అసెంబ్లీకి రావడమే కాకుండా సభలో ఎన్ని గంటలు, నిమిషాలు కూర్చున్నారో కూడా నమోదవుతోందని చెప్పారు. శాసనసభకు రాని వైసీపీ ఎమ్మెల్యేలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. 'విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలి. శాసనసభకు రావటం ఎమ్మెల్యేల విధి. కొందరు అసలు సభకే రాకుండా జీతభత్యాలు తీసుకోవటం తగదు. వారికి జీతం కట్ చేయాలి' అని స్పష్టం చేశారు. ఉద్యోగులు రాకపోతే జీతాలు కట్ చేసి చర్యలు తీసుకునే నిబంధన ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించకూడదని స్పీకర్ ప్రశ్నించారు.

విశాఖపట్నంలో జరిగిన సభలో ఈ విషయం ప్రస్తావించగా 80 శాతం ప్రజలు తనతో ఏకీభవించారని స్పీకర్ తెలిపారు. లక్నోలో జరిగిన స్పీకర్ల సమావేశంలో జీతాలు తీసుకుంటూ అసెంబ్లీకి రాని వాళ్లను రీకాల్ చేయాలని సూచించానని చెప్పారు. చాలా దేశాల్లో రీకాల్ విధానం ఉందని, మనది ప్రజాస్వామ్య దేశం కావడంతో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. చిన్న పిల్లల మాక్ అసెంబ్లీ అద్భుతంగా జరిగిందని స్పీకర్ తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల కంటే వారే బాగా మాట్లాడారని స్పీకర్ ప్రశంసించారు. ప్రస్తుతం పాఠశాలల నుంచి దాదాపు 200 అప్లికేషన్లు వచ్చాయన్నారు. విశాఖ నుంచి రాయలసీమ వరకు వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు అసెంబ్లీని చూడడానికి వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## ఈ పిల్లలకు దిక్కెవరు





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : నిన్నటిదాకా అమ్మానాన్న అని పిలిచే తల్లిదండ్రులు పిల్లల ఆలనా పాలన చూసే తల్లిదండ్రులు వారికి ఇక లేరు వివరాల్లోకెళితే పెదకూరపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో నివసిస్తున్న రాయపూడి నాగరాణి రాయపూడి మోజేష్ భార్య భర్తలు వారికి ప్రవీణ్ 10 సంవత్సరాలు శివమణి ఐదు సంవత్సరాలు గల పిల్లలు ఉన్నారు. మొన్న ఒకరు నిన్న ఒకరు అనారోగ్య రీత్యా వాళ్ల తల్లిదండ్రులు చనిపోయారు . కనీసం ఇల్లు కూడా లేదు బంధువులు అందరూ పేదవాళ్లు పట్టించు పరిస్థితి లేదు . ఎవరైనా సహాయం చేస్తారేమోనని ఎదురుచూస్తున్నారు . ఈ పసి హృదయాలని పట్టించుకునేది ప్రభుత్వమ, అధికారుల, ప్రజల, బంధువుల ఎవరో ఒకరు దాతలు సహాయం చేస్తే కానీ ఈ పిల్లలు బతికే పరిస్థితి లేదు ఎవరైనా దయచేసి వారికి సహాయం చేయవలసిందిగా పిల్లలు కోరుతున్నారు .

## చిరుత దాడి.. రెండు మేకలు మృతి




క్రైమ్ కౌంటర్ న్యూస్): గుడిబండ(అనంతపురం): మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ. 20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు సంజీవరాయుడు, షౌకత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు చేసుకోండి

### రైతులకు తెలియజేసిన మండల వ్యవసాయ అధికారులు.!!

పెద్దవడుగూరు, ( క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ )పెద్దవడుగూరు గ్రామంలో (ఎపిఎఫ్అర్) రైతు నమోదు సంఖ్య ఎలా చేస్తున్నారు ,ఈ బిపంట నమోదు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎలా చేస్తున్నారు అని పరిశీలించడానికి గుత్తి ఎడిఎ యం.వెంకటరాముడు రావడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా గుత్తి ఎడిఎ యం.వెంకటరాముడు మాట్లాడుతూ మండలం, గ్రామంలో ఉన్న పట్టాదారు పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు వాళ్ళ ఆధార్ నంబర్తో,ఓ టి పి కలిగిన సెల్ నంబరు, తీస్కొని ప్రతి రైతు రైతు నమోదు సంఖ్య చేసుకోవాలి అని,పంట వేసిన ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేయడం జరిగినది. అలాగే ప్రతి రైతు పంట వివరాలు,ఇతరత్రైరా వివరాల గురుంచి రైతు మొబైల్ అప్ డౌన్లోడ్ చేసుకోవాలి అని తెలియచేసినారు. పంట వేసిన ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో గుత్తి ఎడిఎ యం.వెంకటరాముడు ,మండల వ్యవసాయ అధికారి బి.మునికృష్ణ,ఏఈ ఓ సునీత ,రైతు సేవా కేంద్రం అధికారి మానస,రైతులు పాల్గొనడం జరిగినది.



## పారిశుధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం అండ

### జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ వేతన పెంపును హర్షిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య దర్శి అర్తిమల్ల రమేష్ ను సత్కరించిన గ్రీన్ అంబాసిడర్లు..





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు నిజమైన సేవకులని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. ఇంటి నుండి చెత్త సేకరించే గ్రీన్ అంబాసిడర్ల ను తెలుగుదేశం పార్టీ హాయంలో ప్రతి 1000 మందికి ఒకరి చొప్పున నియమించి తడి పొడి చెత్తను వేరుగా సేకరించి గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తే అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్ల సంక్షేమాన్ని విస్మరించిందని వేతన పెంపు కోసం వారు చేసిన పోరాటాలను సైతం లెక్క చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి తమ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత 6000 ఉన్న గ్రీన్ అంబాసిడర్ల వేతనాన్ని ప్రస్తుత శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చొరవతో పదివేలకు పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిందన్నారు... వేతన పెంపును హర్షిస్తూ పెదకూరపాడు పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు తమకు ఉద్యోగాలు కల్పించిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ ను శాలువా , జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.. గ్రీన్ అంబాసిడర్ లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. వారి వెంట నేతలు కంచర్ల సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, తెలుగు యువత నాయకుడు పెనుముచ్చు రమేష్ తదితరులు వున్నారు...

## చిన్న సన్న కారు చేతివృత్తుల వారికి రుణాలు మంజూరు చేయండి

### లేనిపక్షంలో బ్యాంకు ముందు ఆందోళన నిర్వహిస్తాం

పెద్దపప్పూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్, అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో మాదిగ దండోరా భారత కమ్యూనిస్టు పార్టీ ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ ఆదినారాయణ మాదిగ భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం వాల్మీకి సేవా సంఘం మండల నాయకులు తలారి ఈశ్వరయ్య నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాగముని వాల్మీకి సేవా సంఘం నాయకుడు నాగప్ప వడ్డే సంక్షేమ సంఘం నాయకులు రాజా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపప్పూరు మండల గ్రామాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కులవృత్తు లు చేస్తున్న కార్మికులకు చేనేత కార్మికులకు విశ్వకర్మ యోజన మరియు చిన్న సన్నకారు రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరి విరిగా సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. అయితే బ్యాంకు వద్దకు కార్మికులు పోయి అడుగుతే మేము ఇవ్వము అని బ్యాంకు లేకపోయినా పట్టించుకునే నాధుడు లేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంఈజీ పథకం కింద పశువులు గొర్రెలు, మేకలు




కోళ్ల పెంపకాలు వివిధ పథకాలు అలాగే కులవృత్తులు చేసుకునే వారికి విశ్వకర్మ యోజన పథకం అలాగే చేనేత మగ్గం నేస్తూ జీవించే వారికి చేనేత రుణాలు ముద్ర రుణాలు సన్నచిన్న కారు రైతులకు విరి విరి గా ఇవ్వాలని లేని పక్షంలో వారం పది రోజుల్లో బ్యాంకు ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాం అని తెలిపారు...

## బెల్లంకొండ మండల కేంద్రంలోనీ ఎరువుల షాపులని మండల వ్యవసాయ శాఖ అధికారి అరుణ కుమారి తనిఖీ చేయడం జరిగింది.

(క్రైమ్ (కౌంటర్ )(నాయక్) (బెల్లంకొండ)ఈ తనిఖీల్లో భాగంగా సాంబశివ ట్రేడర్స్ ఎస్వీఎల్ఎస్ ఫెర్టిలైజర్స్ ఎస్ఆర్కె కెమికల్స్ మూడు షాపుల్ని తనిఖీ చేసినప్పుడు ఎస్విఎల్ఎస్ లో రికార్డు సరిగ్గా లేకపోవడం వలన 39.78 మెట్రిక్ టన్నులు ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేయటం జరిగిందని. దాని విలువ రు 9,87,000 రూపాయలు కెమికల్స్ లో ఓ ఫార్మ్ ఇంక్లూషన్ లేకపోవడం వలన 4.35 మీటర్ల విలువలను అమ్మకాలు నిలుపుదల చేసామని వ్యవసాయ శాఖ అధికారి అరుణ కుమారి తెలిపారు దాని విలువ 1,39200 రూపాయిలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి అరుణ్ కుమార్ మాట్లాడుతూ డీలర్లకి అందరికి తెలియజేసేదేమనంగా యూరియా కొరత లేదని అన్ని రైతు సేవా కేంద్రాలకు కూడా తెప్పించి ఇవ్వడం జరిగింది తెలిపారు. అలాకాకుండా ఎక్కువ ధరకు వ్యాపారుల అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అట్లా అమ్మినట్లయితే లైసెన్స్ రద్దు చేయడం



జరుగుతుందని రికార్డుల అన్నిటిని కూడా సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు.

## అన్నదానం అంటే ఇష్టం. శ్రీనివాస్



బిక్కవోలు క్రైం కౌంటర్ ఫిబ్రవరి 17 అన్నదానం అంటే ఆయనకు అమితప్రేమ. ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం అంటే అయన ఆకలి తీరినట్లు భావించే వ్యక్తి. అన్నదానం చేసి దాని ద్వారా ఆకలి తీరిన వారు పొందే ఆనందం చూసి ఎంతో తృప్తి పొందే వ్యక్తి. అయనే కొమరిపాలెం శ్రీ మురళి మోహన రైస్ మిల్లు లో పనిచేస్తున్న సొర్నపూడి శ్రీనివాసరావు.తనకు వీలు ఉన్నప్పుడు అల్లా అన్నదాన కార్యక్రమంలు నిర్వహిస్తూ, అన్నదానం చేసే సంస్థ లకు సహకారం అందించడం వంటి విషయం లలో ముందు ఉండటం శ్రీనివాస్ కి ఇష్టం.ఈ రోజు అయన పుట్టినరోజు సందర్బంగా బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని శ్రీనివాస్ ను ఆశీర్వదించారు.

ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ ట్రస్ట్ లో జరిగే అన్నదానంలో పాల్గొని అన్నదానం చెయ్యడం చాలా తృప్తిగా ఉందని, ఈ అన్నదానం చెయ్యడంలో ఆనందం ఉందని, అందరూ ఆకలి తీర్చుకొని వెళ్లడం తృప్తిని ఇచ్చిందని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఆకలి తీర్చడం లో ప్రాంతంతో పనిలేదని శ్రీనివాస్ రుజువు చేసారని అయన ఏ ప్రాంతం నుండి వచ్చినా మన ఆకలి తీరడానికి ఎప్పుడూ సాయం అందిస్తూనే ఉన్నారని తెలుపుతూ ఈ సందర్బంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు.

## అన్నదాత సుఖీభవ



బిక్కవోలు క్రైం కౌంటర్ ఫిబ్రవరి 17కోనసీమ జిల్లా రాయవరం గ్రామస్తులు పడాల శ్రీనివాసరెడ్డి కుసుమ కుమారి దంపతులు ఈ రోజు తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానంలో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని వారిని ఆశీర్వదించారు. ఎదుటి వారి ఆకలి తీర్చాలనే సంకల్పం కొందరికే ఉంటుందని, ఆ సంకల్పంతో అన్నదానం చేసిన ఈ దంపతులకు ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని దానంలలోకి అన్నదానం మిన్న అని అందులోనే దానం పొందేవారు తృప్తి పొందుతారని శాస్త్రాలు చెబుతున్నాయి.. దేవతా పురుషులు కూడా దానం స్వీకరించి దానం చేసిన వారికి ముక్తి ప్రసాదించిన సందర్భాలు మన పురాణాలలు ఉన్నాయి.

## హ్యూమన్ రైట్స్ చైర్మన్ నందం నరసింహం గారి ఆదేశాల మేరకు




అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గడికించుమండ గ్రామం పంచాయతీ ప్రజలకు అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ నాటు సారా తాగితే వచ్చే రోగాల గురించి తెలియజేయడం జరిగింది ఈరోజు అనగా 17 ఫిబ్రవరిన విజయ్ కుమార్ గారు ప్రజలకు నాటుసారా తాగితే వచ్చే రోగాల గురించి తెలియజేయడం జరిగింది నాటుసార తాగి లివర్ పాడైపోయి చనిపోవడం వల్ల ఆ కుటుంబం ఆ కుటుంబం రోడ్డున పడుతుంది కాబట్టి నాటు సారా తయారు చేయడం ఆపాలని ప్రజలకు తెలియజేశారు నాటుసార తయారు చేస్తాము అమ్ముకుంటాము మాకు ఎవరు ఏమి చేయలేరు అనే ధైర్యంతో వండినట్టయితే దయచేసి గ్రామ ప్రజలు మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలని విజయ్ కుమార్ తెలియజేశారు లేని పక్షంలో నాటు సారు తాగి రోడ్డుమీద వచ్చి ఎవరు మనోభావాలు అయిన దెబ్బతీసినట్టు మాట్లాడిన వారికి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎ=ూజీ హ్యూమన్ రైట్స్ తరపున స్టేషన్ కి తెలియజేయడం జరుగుతుంది కాబట్టి ఇప్పటినుంచి అయినా దయచేసి తాగసి రోడ్డు మీద రావద్దు అల వచ్చినట్టయితే చట్టం తన పని తను చేసుకొని పోతుంది అని విజయ్ కుమార్ గారు తెలియజేయడం జరిగింది

# రథయాత్రలో పాల్గొన్న స్పీకర్ ఎమ్మెల్యేలు







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి అమరలింగేశ్వర స్వామి రథయాత్రలో పాల్గొన్న ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు , ఎమ్మెల్యేలు పులివర్తి నాని , గాలి భాను ప్రకాష్ , గురజాల జగన్ మోహన్ , జూలకంటి బ్రహ్మారెడ్డి తో కలిసి పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .వేల సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న భక్తులు.ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి, శ్రద్ధలతో విశేషంగా సాగిన రథయాత్ర. రాష్ట్రంపై స్వామివారి దివ్య ఆశీస్సులు ఉండాలని వేడుకున్నామన్న ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు .రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసే శక్తిని స్వామివారు ముఖ్యమంత్రి చంద్రబాబు కి,మంత్రి లోకేష్ కి ఇవ్వాలని కోరుకున్నామన్న డిప్యూటీ స్పీకర్.నియోజకవర్గ ప్రజల పై స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని స్వామివారి కటాక్షంతో ప్రజలు మరింతగా సుఖ సంతోషాలతో ఉండాలన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

## స్కూలు సందర్శించిన ఎమ్మెల్యే తెనాలి మంత్రి సత్య కుమార్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుళ్లూరు మండలం మందడం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని, వీటి వల్ల రక్తహీనత, పోషకాహార లోపం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ మాత్రలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





సత్తెనపల్లి నియోజకవర్గం

నకరికల్లు మండలం చేజర్ల గ్రామం నందు శ్రీ గంగా భ్రమరాంబా పార్వతీ సమేత శ్రీ కపోతేశ్వర స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభను సందర్శించిన. శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ.. భారీగా నగలు, నగదు అపహరణ




క్రైమ్ కౌంటర్ న్యూస్):గుంటూరు, ఫిబ్రవరి 17: పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ జరిగింది. గుంటూరు జిల్లా చింతలపూడిలోని నివాసంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 50 తులాల బంగారం, 10 కిలోల వెండి నగలు, రూ. లక్ష నగదును దుండగులు అపహరించారు. ఈ ఘటనపై చింతలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఘటనా స్థలిలో ఆధారాల సేకరించడంతో పాటు, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. చింతలపూడిలోని నివాసంలో ఎమ్మెల్యే తల్లి ఉంటున్నారు. కాగా.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.


# సినిమా



## వారణాసిలో నా పాత్ర అదే..

పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ వారణాసి. డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.ఈ మూవీ కోసం యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాన్ వరల్డ్ స్థాయిలో జక్కన్న తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్టులో గ్లోబల్ స్ట్?ర్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇదివరకు వీరి పాత్రలను రివీల్ చేస్తూ జక్కన్న షేర్ చేసిన పోస్టర్స్ మరింత ఆసక్తిని కలిగించాయి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే వారణాసి షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న విషయంపై ఎంతో క్యూరియాసిటి నెలకొంది. ఎప్పుడెప్పుడు అప్డేట్స్ రివీల్ చేస్తారా ? అని ఎదురుచూస్తున్నారు.ఈ చిత్రంలో రుద్ర పాత్రలో మహేష్ బాబు.. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ఇప్పటివరకు కేవలం మూడు పాత్రలను మాత్రమే జక్కన్న రివీల్ చేశారు. అలాగే మహేష్ బాబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్ పంచుకున్నారు. అయితే ఈ సినిమాలో విలక్షణ నటుడు ప్రకాష్ రాజు సైతం ఓ పాత్రలో కనిపించనున్నారట. గతంలో ఓ సందర్భంలో ఈ విషయాన్ని లీక్ చేసిన ఆయన.. ఇప్పుడు తన పాత్ర గురించి చెప్పుకొచ్చారు.వారణాసి సినిమా అద్భుతమైన షెడ్యూల్ ముగిసిందని.. తనలో నటుడి ఆకలిని తీర్చిందని ప్రకాష్ రాజ్ అన్నారు. రాజమౌళి, మహేష్, పృథ్వీరాజ్, ప్రియాంకలతో కలిసి పనిచేయడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. తదుపరి షెడ్యూల్ కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు. ఇక ఇటీవల ఓ డిబేట్ లో పాల్గొన్న ఆయన.. తాను వారణాసి సినిమాలో మహా శివ భక్తుడి పాత్ర పోషిస్తున్నానని అన్నారు. అలాగే దృశ్యం 3లోనూ నటిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో ఇప్పుడు ప్రకాష్ రాజ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.





## ఈ ఆకులను చీప్‌గా చూడకండి..

ప్రకృతి ఎన్నో సహజసిద్ధమైన, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఔషధ మొక్కలను ప్రసాదించింది. వీటితో పలు అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు.. అలాంటి ఔషధ మొక్కలలో వాము మొక్క ఒకటి.. వాము ఆకులలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి. వాము ఆకులోని యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేయడంతోపాటు.. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను నియంత్రిస్తాయి.. అందుకే దీనిని పవర్‌ఫుల్ హెర్బల్ ప్లాంట్ అంటారు..అయితే.. వాము ఆకులను పలు ప్రాంతాలలో పలు విధాలుగా పిలుస్తారు. స్థానికంగా “దగ్గాకు” లేదా “బజ్జీ ఆకు” అని కూడా పిలుస్తారు.. సంస్కృతంలో దీనిని కర్పూరవల్లి అని వ్యవహరిస్తారు. ఈ మొక్క అనేక ఔషధ, సుగంధ విలువలను కలిగి ఉంది. ఇది జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. ఎసిడిటీ సమస్యలను నివారిస్తుంది.. గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వాము ఆకులో విటమిన్ ఎ, సి, సెలీనియం, జింక్ వంటి కీలకమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

వాము ఆకులను సంప్రదాయకంగా కడుపు నొప్పి, అజీర్ణం, నెలసరి సమస్యలు, అతిసారం, బరువు తగ్గడం, పంటి నొప్పి, చనుబాలు పట్టడం, జలుబు వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలకు ఇంటి చిట్కాగా ఉపయోగిస్తారు. ఈ ఆకులు పొత్తికడుపు కండరాలను సడలించి, అపానవాయువు, మలబద్ధకం వంటి లక్షణాలను నివారిస్తాయి.వామాకు బజ్జీలు..

వాము ఆకు కేవలం ఔషధ గుణాలను మాత్రమే కాకుండా, ఆహార పదార్థాలకు రుచిని అందించే సుగంధ మూలికగా కూడా ఉపయోగపడుతుంది. దీనిని బజ్జీలుగా, స్నాక్స్‌గా తీసుకోవచ్చు. సలాడ్లు, సూప్‌లలో చేర్చడం లేదా నేరుగా ఆకులను తినడం ద్వారా కూడా దీని ప్రయోజనాలను పొందవచ్చు. వాము ఆకు డికాక్షన్ లేదా హెర్బల్ టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.. ఉదయాన్నే తాగితే మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

వాము ఆకు మొక్కలు సాధారణంగా రెండు రకాలుగా లభిస్తాయి: ఒకటి పెద్ద, ఆకుపచ్చని, మందపాటి ఆకులతో కూడిన రకం, మరొకటి అలంకరణ కోసం పెంచే వెరిగేటెడ్ రకం. ఈ రెండు రకాలూ ఔషధ ప్రయోజనాలకు ఉపయోగపడతాయి. వాము ఆకు వంటి సుగంధ మూలికలు దోమలను నిరోధించే (మస్కిటో రెపల్లెంట్) గుణాలను కూడా కలిగి ఉంటాయి. వీటి సువాసన దోమలను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది.

ఇటువంటి ఔషధ మొక్కలను పెంచి, వాటి ప్రయోజనాలను అవగాహన చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని సహజ సిద్ధంగా కాపాడుకోవచ్చు. ఈ వాము మొక్కలను కిచెన్ గార్డెన్లలో సులభంగా పెంచుకోవచ్చు. ఒక్కసారి మొక్క నాటితే చాలు.. అవి ఏపుగా పెరుగుతుంది..



## చేదుగా ఉందని ఛీ..ఛీ అంటున్నారా..?

కాకరకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, బి విటమిన్లు వంటి పోషకాలు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇంకా, కాకరకాయలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కాకరకాయ కాలేయంలో కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాకరకాయ తినడం వల్ల శరీరం విషాన్ని తొలగించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. అందువల్ల, క్రమం తప్పకుండా దాని రసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

కాకరకాయ తినడం వల్ల శరీరంలోని విషపూరిత పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. కాకరకాయ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కాలేయపు మంటను తగ్గిస్తాయి. కాలేయ ఆరోగ్యానికి చేదు కాకరకాయ ఉత్తమమైనది.

కాకరకాయ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాకరకాయలో పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ లాంటి సమ్మేళనం ఉంటుం. ఇది సహజంగా రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. కాకరకాయను టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ రోగులకు సహజ నివారణగా ఉపయోగిస్తారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.కాకరకాయ శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా రక్తాన్ని శుభ్రపరుస్తుంది. కాకరకాయలోని యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడతాయి, ఇది చర్మ పరిస్థితులను మెరుగుపరుస్తుంది మరియు రక్త సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు మరియు చర్మ అలెర్జీలు వంటి సమస్యలను క్రమంగా తొలగిస్తుంది.

కాకరకాయ లివర్ టానిక్ లా పనిచేస్తుంది. ఇది లివర్ ను డిటాక్సిఫై చేసి దాని పనితీరును మెరుగుపరుస్తుంది. కాకరకాయ లివర్ ఫ్యాట్ ను తగ్గించి లివర్ వ్యాధిని నివారిస్తుంది. కాకరకాయ జీర్ణక్రియకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం నుండి ఉపశమనం పొందటానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కాకరకాయలోని ఫైబర్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది.

కాకరకాయ తినడం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

## కంగారూల కొంప ముంచిన వాన..

టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియాకు ఊహించని షాక్ తగిలింది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ఈ మెగా టోర్నీలో మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. పల్లెకెలెలో మంగళవారం (ఫిబ్రవరి 17) జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించగా, జింబాబ్వే మొత్తం 5 పాయింట్లతో గ్రూప్-బి నుంచి సూపర్-8కు అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ఆశలు గల్లంతయ్యాయి.

ఈ టోర్నీలో ఆస్ట్రేలియా ప్రదర్శన అత్యంత పేలవంగా ఉంది. తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను ఓడించినప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లలో జింబాబ్వే, శ్రీలంక చేతిలో ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ముఖ్యంగా జింబాబ్వే చేతిలో 23 పరుగుల తేడాతో ఓడిపోవడం ఆసీస్ కొంప ముంచింది. ఆ తర్వాత శ్రీలంకపై జరిగిన చావో రేవో పోరులో 8 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. గాయాల కారణంగా పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి స్టార్ బౌలర్లు దూరం కావడం, కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయపడటం ఆ జట్టును తీవ్రంగా దెబ్బతీశాయి. 17 ఏళ్ల తర్వాత (2009 తర్వాత) ఆస్ట్రేలియా గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించడం ఇదే మొదటిసారి.

మరోవైపు జింబాబ్వే ఈ టోర్నీలో అద్భుతాలు చేస్తోంది. పటిష్టమైన ఆస్ట్రేలియాను ఓడించి సంచలనం సృష్టించిన ఆ జట్టు, ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దు కావడంతో లభించిన పాయింట్‌తో సూపర్-8 బెర్తును ఖరారు చేసుకుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో జింబాబ్వే టాప్-8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. గ్రూప్-బి నుంచి శ్రీలంక, జింబాబ్వే జట్లు ముందుకు సాగగా, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

ఇక గ్రూప్-ఏ విషయానికొస్తే, పాకిస్థాన్ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. బుధవారం (ఫిబ్రవరి 18) కొలంబో వేదికగా నమీబియాతో పాక్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో పాక్ గెలిస్తే లేదా వర్షం కారణంగా మ్యాచ్ రద్దయినా 5 పాయింట్లతో సూపర్-8కు చేరుకుంటుంది. ఒకవేళ నమీబియా చేతిలో పాక్ ఓడిపోతే, అప్పుడు 4 పాయింట్లతో ఉన్న అమెరికా మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా సూపర్-8కు వెళ్లే అవకాశం ఉంది. ప్రస్తుతం కొలంబోలో వర్షం కురిసే అవకాశాలు 50-60% ఉండటంతో, వరుణుడు పాక్‌ను ఆదుకుంటాడో లేక అమెరికాకు అదృష్టం పట్టిస్తాడో చూడాలి.



## ఐపీఎల్ కంటే ముందే టీ20 పండగ..

ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా కొనసాగుతోంది. ఐపీఎల్ సృష్టించిన ప్రభంజనంతో ప్రతి దేశం తమ సొంత లీగ్‌ను ప్రారంభించింది. అయితే ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో ఒక అద్భుతమైన మార్పు చోటుచేసుకోబోతోంది. ఐపీఎల్ తర్వాత అత్యంత ప్రజాదరణ పొందిన లీగ్‌గా పేరుగాంచిన ఆస్ట్రేలియాకు చెందిన బిగ్ బాష్ లీగ్ భారత్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, క్రికెట్ ఆస్ట్రేలియా ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. బిగ్ బాష్ లీగ్ తదుపరి సీజన్ ఆరంభ వేడుకలు, మొదటి మ్యాచ్‌ను భారత గడ్డపై నిర్వహించాలని ఆస్ట్రేలియా బోర్డు యోచిస్తోంది.ఆస్ట్రేలియన్ మీడియా కథనాల ప్రకారం.. బిగ్ బాష్ లీగ్ 2026-27 సీజన్ ప్రారంభ మ్యాచ్ ఆస్ట్రేలియాలో కాకుండా భారత్‌లో జరగనుంది. భారతీయ మార్కెట్‌ను ఆకట్టుకోవడంతో పాటు, ఇక్కడి అభిమానులకు తమ లీగ్‌ను మరింత దగ్గర చేయడమే లక్ష్యంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ మాస్టర్ ప్లాన్ వేసింది. దీనికోసం క్రికెట్ ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు ఇప్పటికే భారత్‌లో పర్యటించారు. ఇక్కడి స్టేడియాల సౌకర్యాలు, లాజిస్టిక్స్ మరియు ఇతర సాంకేతిక అంశాలను వారు నిశితంగా పరిశీలించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదన గనుక కార్యరూపం దాల్చితే, ఐపీఎల్ 2027 ప్రారంభానికి ముందే భారత క్రీడాభిమానులకు విదేశీ లీగ్ మజా రుచి చూసే అవకాశం దక్కుతుంది.

ఈ చారిత్రాత్మక మ్యాచ్‌కు వేదికగా చెన్నైలోని ఎం.ఏ.చిదంబరం స్టేడియం (చెపాక్) నిలిచే అవకాశం ఉందని ాజుచీ నివేదిక వెల్లడించింది. ప్రస్తుత ఛాంపియన్ పెర్త్ స్కార్చర్స్ తన మొదటి మ్యాచ్‌ను చెన్నైలో ఆడే ఛాన్స్ ఉంది. పెర్త్ టైమ్ జోన్ భారత కాలమానంతో దాదాపు దగ్గరగా ఉండటం దీనికి ప్రధాన కారణం. ఈ విషయంలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా క్రికెట్ అసోసియేషన్ (డొూజూా) అధికారులు కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే క్రికెట్ ఆస్ట్రేలియా ఇంకా తన ఎనిమిది క్లబ్‌లకు ఈ విషయంపై అధికారిక సమాచారం ఇవ్వలేదు. కేవలం ప్రాథమిక చర్చలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనలు మాత్రమే జరుగుతున్నాయి.క్రికెట్ ఆస్ట్రేలియా ఇంత భారీ సాహసం చేయడానికి బలమైన కారణం ఉంది. బిగ్ బాష్ లీగ్‌లో ఉన్న 8 క్లబ్‌లలో కనీసం రెండింటిలో వాటాలను విక్రయించాలని బోర్డు భావిస్తోంది. ఇందుకోసం ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమానులను ఆకర్షించడమే వారి ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే ఇంగ్లాండ్‌కు చెందిన ద హండ్రెడ్ లీగ్‌లో ఐపీఎల్ యజమానులు పెట్టుబడులు పెట్టారు. అదే బాటలో బిగ్ బాష్ క్లబ్‌లను కూడా ఐపీఎల్ దిగ్గజాల చేతుల్లో పెట్టడం ద్వారా లీగ్ ఆర్థిక స్థితిని పెంచాలని ఆస్ట్రేలియా చూస్తోంది. ఒకవేళ ఇది జరిగితే, విదేశీ లీగ్ మ్యాచ్ భారత్‌లో జరగడం చరిత్రలో ఇదే మొదటిసారి అవుతుంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.